PUBLIC NOTICE

The general public is hereby informed that my client M/s. MAS Industries Private Limited is intended to purchase all that the **Plot No.3, (PTI No. GDN06Z0019), total admeasuring Ac.1-00Guntas, equivalent to 4840 Sq.Yards or 4046.86 Sq.Mtrs, situated in Sy.No.150, situated at Qutbullapur Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana State, bounded by: North : Plot No.15, South : Road, East: Plot No.4, West: Plot No.2**

From its owner **M/s. LAMTUF LIMITED**. If any person or persons have got any right, title or interest in the aforesaid property, may contact the undersigned with all relevant material papers within **FIFTEEN DAYS** from the date of publication of this notice, if no claims and objections are received within the stipulated time, it is deemed that there are no claims and no claims will be entertained thereafter and my client will proceed further and complete the sale transaction.

J. SRINIVASA RAO, Advocate
Flat No.123, 1st Floor, Vasavi's Indraprasta,
Street No.1, Czech Colony, Sanathanagar, Hyderabad - 500018
Cell No.97045 44255, srinivasaraojakka72@gmail.com

అగ్నికి ఆహుతి..

- సాయినగర్ కాలనీలో షార్ట్ సర్క్యూట్.. 36 గుడిసెలు దగ్ధం
- దాదాపు రూ.40 లక్షల వరకు ఆస్తినష్టం
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

నాగోల్, సాయికాలనీలో అగ్నిప్రమాద ఘటనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, మే 6 : షార్ట్ సర్క్యూట్ కారణంగా 36 గుడిసెలు కాలి బూడిదయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలకు దాదాపు రూ.40లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లి ఉంటుందని పోలీసులు, అధికారులు అభిప్రాయపడుతున్నారు. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...ఎల్బీనగర్ నియోజకవర్గంలోని, నాగోల్ డివిజన్, సాయినగర్ కాలనీ గుడిసెల్లో పలు కుటుంబాలు నివాసముంటున్నాయి. ప్రతి రోజూ మాదిరిగానే గుడిసెల్లో నివాసముంటున్న ప్రజలు మంగళవారం ఉదయం ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు. 11.30 గంటలకు షార్ట్ సర్క్యూట్ కారణంగా రోడ్డు పక్కన గుడిసెల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి.. సిలిండర్ పేలిపోయింది. ఈ ఘటనతో సమీపంలోని గుడిసెల్లోకి కూడా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పెద్ద పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికుల సమాచారం మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అగ్నిమాపక సిబ్బందికి, రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి ఘటనా స్థలానికి వెళ్లారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. ఈ సహాయక చర్యల్లో రెవెన్యూ, వాటర్ వర్క్స్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. సహాయక చర్యలను పరిశీలించి..బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తానని, ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక అవసరాల కింద రూ.50 వేలు అందజేసి రూ.10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.

కేవీ రమణాచారికి పరామర్శ

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారి ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స జరిగిన అనంతరం రెడ్‌హిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం మాజీ మంత్రి టి.హరీష్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు ఆయనను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రమణాచారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని.. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటూ ప్రజలకు సహాయం అందించాలని ఆకాంక్షించారు.

– తెలుగు యూనివర్సిటీ, మే 6

ప్రేమ పేరుతో వేధింపులు..బాలిక ఆత్మహత్య

- ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో కాల్స్, ఎస్ఎంఎస్‌లు ..
- 4న యువకుడిపై పోలీసులకు ఫిర్యాదు
- మరుసటి రోజునే మళ్లీ బెదిరింపులు..
- పోలీసుల నిర్లక్ష్యంతోనే ఆత్మహత్య: మృతురాలి కుటుంబసభ్యుల ఆరోపణ

మీనాక్షి(ఫైల్)

హయత్‌నగర్, మే 6 : ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రేమిస్తున్నానని వీడియో కాల్స్, మెసేజ్‌లు పంపుతూ ఓ యువకుడు వేధింపులకు గురిచేయగా.. మనస్తాపం చెందిన బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం... హయత్‌నగర్ డివిజన్, రంగనాయకుల గుట్ట కాలనీలో నివాసముంటున్న కనిగిరి విజయ్, తిరుపతమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. చిన్న కుమార్తె మీనాక్షి(14) హయత్‌నగర్, జెడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతోంది. ఆరు నెలల క్రితం ఇంటి ముందున్న పార్కులో కుక్కను తీసుకెళ్లి మీనాక్షి వాకింగ్ చేస్తుండగా అదే కాలనీలో నివాసముంటున్న పానుబోతు రోహిత్ ప్రేమ పేరుతో వేధించాడు. వెంటనే బాలిక తండ్రి విజయ్‌కు చెప్పింది. అతను.. రోహిత్ తండ్రి స్వామి ఇంటికెళ్లి మందలించగా.. ఇకపై మీ కూతురు జోలికి వెళ్లకుండా చూస్తానని హామీనిచ్చాడు. అనంతరం కొద్ది రోజులకు రోహిత్.. సోదరుడు నూతన్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇన్‌స్టాగ్రామ్‌కు తరచుగా వీడియో కాల్స్, ఎస్ఎంఎస్‌లు పంపుతున్నాడు. ఈనెల 4న మధ్యాహ్నం 3.28 గంటలకు మీనాక్షికి ఐలవ్‌యూ...అని మెసేజ్ పంపించాడు. అదే రోజున బాలిక తండ్రి విజయ్ హయత్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బావమరిది భార్య చనిపోవడంతో మహబూబ్‌నగర్, మానాజీపేటకు విజయ్, భార్య తిరుపతమ్మతో కలిసి వెళ్లాడు. సోమవారం మీనాక్షి వద్దకు వచ్చిన రోహిత్ తనను ప్రేమించాలని., లేకపోతే నీ సంగతి చూస్తా.. అంటూ బెదిరించి వెళ్లాడు. అదేరోజు రాత్రి 11గంటలకు ఇంటికొచ్చిన తల్లిదండ్రులకు మీనాక్షి విషయం చెప్పింది. రాత్రి ఎక్కువ సమయం కావడంతో ఉదయం మాట్లాడుదాం.. అనిచెప్పి పడుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటలకు తిరుపతమ్మ మున్సిపల్ వాటర్ పట్టుకునేందుకు నిద్రలేవగా ఇంట్లోని రేకుల కింద మీనాక్షి మున్నీతో ఉరేసుకుని వేలాడుతుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. తన కూతురు చావుకు కారణమైన రోహిత్, స్వామి, నూతన్‌లపై చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నెల 4న పోలీసులకు ఫిర్యాదు చేసిన రోజునే నిందితుడిపై పోలీసులు చర్యలు తీసుకుంటే తన కూతురు బతికి ఉండేదని మృతురాలి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తన కూతురు చావుకు పోలీసుల నిర్లక్ష్యం కూడా కారణమైందని వారు ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తన కూతురు చావుకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేశారు.

వరల్డ్ పోలీస్ సమ్మిట్‌లో హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్‌కు మొదటిస్థానం

15న అవార్డు అందుకోనున్న నగర సీపీ ఆనంద్

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ):దుబాయ్ పోలీసులు నిర్వహిస్తున్న వరల్డ్ పోలీస్ సమ్మిట్‌లో భాగంగా ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్ అవార్డు విభాగంలో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు మొదటిస్థానం దక్కిందని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ సమ్మిట్‌కు 138 దేశాలకు చెందిన పోలీస్ అదికారులు సమావేశమవుతారని, ఈ సంవత్సరం అవార్డుల కోసం ప్రపంచ వ్యాప్తంగా గట్టి పోటీ నెలకొందని తెలిపారు. వివిధ ఖండాల్లోని పోలీసు విభాగాల నుంచి వచ్చిన దరఖాస్తులను నైపుణ్యం కలిగిన నిపుణులు , దుబాయ్ పోలీసులతో కూడిన న్యాయమూర్తుల బృందం రెం డు దశల్లో క్షుణ్ణంగా పరిశీలించింది..మొదటి దశలో ఎంపికైన వారికి రెండవ దశలో వర్చువల్‌గా సమావేశం నిర్వహించగా హైదరాబాద్ సీపీ.. మాదకద్రవ్యాల నిరోధక ప్రయత్నాలకు సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈనెల 15న యూఏఈలోని దుబాయ్ పోలీస్ ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు తీసుకుంటున్నట్లు సీపీ పేర్కొన్నారు.

రెడీమిక్స్ వాహనం బీభత్సం..

ద్విచక్రవాహనదారుడు మృతి

అర్జున్(ఫైల్)

శంషాబాద్ రూరల్, మే 6 : ఓ రెడీమిక్స్ వాహనం బీభత్సవం సృష్టించింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని అతివేగంగా వచ్చిన రెడీమిక్స్ ఢీకొనట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలం, నాగిరెడ్డిగూడకు చెందిన గంగపాక అర్జున్ (50) మంగళవారం ఉదయం 7 గంటలకు కూలీ పని కోసం బైక్(టీఎస్07ఈజడ్ 8029)పై శంషాబాద్‌కు వెళ్లాడు. అక్కడ పని దొరకకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో నర్కూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్దకు రాగానే.. షాబాద్ వైపు నుంచి అతివేగంతో వచ్చిన అస్సాం రాష్ట్రానికి చెందిన రెడీమిక్స్((ఏఎస్1డీడీ 7904)) వాహనం అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో అర్జున్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. రెడీమిక్స్ వాహనాలు పగలు, రాత్రి అనే తేడాలేకుండా ఇష్టానుసారంగా, అతివేగంగా వెళ్తున్నాయని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అందాల పోటీలు ..డ్రోన్ నిషేధం

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ): మిస్ వరల్డ్ అందాల పోటీల సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రోన్ ఎగురవేయడంతోపాటు రిమోట్‌తో ఆపరేట్‌చేసే కెమెరాలను ఆకాశంలో తిప్పడాన్ని నిషేధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ పీవీ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి వచ్చేనెల 2 వరకు మిస్ వరల్డ్ ఆహుతుల పర్యటనల తేదీలు, సమయాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. 13న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లాప్యాలెస్, ఖిల్వత్, షాలిబండలలో , 18న బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్, సెక్రటేరియెట్, ట్యాంక్‌బండ్, జూన్ 2న రాజ్‌భవన్, సోమాజిగూడరోడ్‌లలో డ్రోన్‌ల ఎగురవేతపై నిషేధం, ప్యారాగ్లయిడ్స్, మైక్రోలైట్‌ఎయిర్‌క్రాఫ్ట్స్ నిషేధిస్తున్నట్లు సీపీ తెలిపారు.

ట్రాఫిక్ పోలీసులకు కిట్ల అందజేత

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ):ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్‌ను మంగళవారం సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అందించారు. పోలీసులకు గతం కంటే మెరుగైన హ్యాట్స్ అందించడంతోపాటు కిట్‌లో ఒక వాటర్‌బాటిల్, గ్లూకోజ్, తదితర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా సిటీ ట్రాఫిక్ పోలీసులకు ఒక డ్రోన్ కెమెరా అందిస్తామని, దీని ద్వారా సిటీలో ట్రాఫిక్ పరిస్థితులను అంచనా వేయడంతోపాటు క్రమబద్ధీకరణకు ఉపయోగించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీలు రాహుల్‌హెగ్డే, అశోక్‌కుమార్‌లతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెట్టుబడి పెట్టు.. లాభాలు కొట్టు..!

వ్యాపారికి రూ.82.57 లక్షలు బురిడీ కొట్టించిన సైబర్‌చీటర్స్

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ): మేము చెప్పే సలహాలు, సూచనలు నచ్చితేనే మీరు ట్రేడింగ్‌లో ఇన్వెస్ట్ చేయండి..అంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు.. నగరానికి చెందిన ఓ వ్యక్తికి రూ.82.57 లక్షల టోకరా వేశారు. మేడిపల్లికి చెందిన ఓ వ్యాపారి.. మార్చి 28న ఆన్‌లైన్‌లో ఆషిక ట్రేడింగ్ కంపెనీ ప్రకటన కన్పించగా.. క్లిక్ చేశాడు. మాపై నమ్మకం ఉంటే.. మేం ఏ స్టాక్ ఎలా పెరుగుతుందనే విషయాన్ని విశ్లేషణ చేసి.. ఏ షేర్ విలువ తగ్గుతుంది... ఏది పెరుతుందనే విషయాలను ఖచ్చితంగా చెబుతాం.. మీరు పిక్‌అప్ చేసిన షేర్‌ను పూర్తిగా పరిశీలించిన తర్వాతనే.. మీరు తీసుకోవాలా వద్దా అనే విషయం చెబుతామంటూ ఫోన్‌లో బాధితుడితో కంగన శర్మ అనే పేరుతో మహిళ మాట్లాడింది. ఆ తరువాత జే-4 ఆషిక స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో బాధితుడి నంబర్‌ను యాడ్‌చేసి అందులో మరిన్ని విషయాలు చర్చించారు. మీరు మాపై నమ్మకం ఉంచండి.. మేం చెప్పినట్లు చేయండి.. మాపై భరోసా వస్తేనే డబ్బులు పెట్టండి.. లేదంటూ ఇంకా కొన్నాళ్లు షేర్‌మార్కెట్‌పై అవగాహన తెచ్చుకోండంటూ సూచనలు చేశారు. వాళ్లు చెప్పే మాటలు నమ్మిన అతను.. ముందుగా రూ. 50 వేలు పెట్టుబడి పెట్టాడు. సైబర్‌నేరగాళ్లు సూచించిన యాప్ ద్వారా ట్రేడింగ్ చేయడంతో స్క్రీన్‌పై లాభాలు కన్పించాయి. దీంతో వారిపై నమ్మకం పెరగడంతో 19 లావాదేవీల్లో రూ. 82,57,515 పెట్టుబడి పెట్టాడు. స్క్రీన్‌పై భారీగా లాభాలు కన్పిస్తున్నాయి. అయితే విత్‌డ్రా చేసుకోవాలంటే కమీషన్ చెల్లించాలంటూ షరత్ విధించడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వాహనం ఢీకొని రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి

మల్కాజిగిరి మే 6 : గుర్తు తెలియని వాహనం ఢీకొని రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి చెందారు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్ కుమార్ కథనం ప్రకా రం.. శ్రీకృష్ణానగర్‌కు చెందిన శ్రీనివాసరావు(56) ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. మంగళవారం ఉదయం ఏవోసీ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కాగా.. మిలటరీ దవాఖానకు తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సవాలకు మీరొస్తే ఆహ్వానించాలా?

మొదటిపేజీ తరువాయి

తెగేసి చెప్పారు. దీంతో అసహనానికి గురైన ఎన్ఎస్‌యూ నేతలు విద్యార్థులపైకి దాడులకు దిగేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తున్నారు. ఉద్యమంలో తమతో కలిసి రాకుండా ఉత్సవాలు చేయడానికి మాత్రం వస్తామంటే ఎలా ఒప్పుకుంటామని విద్యార్థులు తేల్చి చెప్పారు. పోలీసుల లాఠీ దెబ్బలు, అక్రమ కేసులకు భయపడకుండా పోరాటం చేశామని.. ఎన్ఎస్‌యూ నేతలు ఇప్పుడొచ్చి తమతో ఫెస్ట్‌లో భాగమవుతామంటే కుదరదని స్పష్టం చేశారు. పోరాటానికి మద్దతివ్వకుండా తమతో గొడవకు దిగడానికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఉద్యమాలు మేం చేస్తే ఉత్సవాలకు మీరుస్తే ఆహ్వానించాలా? అని నిలదీసినట్లు చెప్పారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి

నోటీసులు ఇచ్చారు. రెండు ఆసుత్రులను సీజ్ చేసి రూ.5లక్షల చొప్పున జరిమానా విధించడం గమనార్హం.

అనుమతులు తప్పనిసరి..

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010 ప్రకారం అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ప్యాథాలజీలు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలి. కొత్తగా ఏర్పాటు చేసే వాటికి ఏడాది పాటు టెంపరరీ అనుమతి ఇచ్చినా ఏడాది లోపు తిరిగి శాశ్వత రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ప్రతి ఐదేళ్లకోసారి దాన్ని రెన్యువల్ చేయాల్సిన బాధ్యత ఆసుపత్రి సిబ్బంది పైనే ఉంటుంది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లో పొందుపరిచిన వాటినన్నిటిని కలిగి ఉండాలి. కనీసం సదుపాయాలు, ఫైర్ సేఫ్టీ, వాహనాల పార్కింగ్, నాణ్యమైన వైద్యసేవలు, అనుకూలమైన భవన సముదాయం వంటివి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిజిస్ట్రేషన్ లేకుండా సేవలందిస్తే జరిమానా, శిక్షలు. రిజిస్ట్రేషన్ రద్దు వంటి చర్యలు తీసుకుంటారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులకు రూ. 5000 వరకు జరిమానా విధిస్తారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌కు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం. రెన్యువల్ చేయించకుండా వైద్యమందిస్తే రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తాం. కచ్చితంగా వైద్యులు తమ ఆసుపత్రి అనుమతికోసం చట్టాలను తెలుసుకోండి. గతంలోనే చట్టాలపై అవగాహన కల్పించిన విషయం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు మరవొద్దు.

– డాక్టర్ వెంకటి, హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

ప్రకంపనలు సృష్టించిన పారా హుషార్

మొదటిపేజీ తరువాయి

ఎన్ని ఇండ్లు పంచుకున్నారు అనే విషయంపై విభిన్న రకాల వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను మొత్తం కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా ద్వారా కేటాయించిన సంగతిని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా అవకతవలుగా ఉందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ప్రభుత్వంతో పాటు అధికారులు కూడా అప్రతిష్ట పాలు కావడం ఖాయం అని హెచ్చరించారు.

8న హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభం

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ): బుద్ధభవన్ ప్రాంగణంలోని బీ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ఏసీపీ అధికారి పర్యవేక్షణలో సుమారు 60మంది సిబ్బందితో హైడ్రా పీఎస్ అందుబాటులోకి రానుంది. మిగతా స్టేషన్లతో సంబంధం లేకుండా హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేసి కేసులు నమోదు చేస్తారని తెలిపారు.

'పురుగు మందుల అవశేషాలపై బూటకపు పరిశోధనలు'

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ) : పురుగు మందుల అవశేషాల విశ్లేషణ విషయంలో జాతీయ పోషకాహార సంస్థకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్ఎన్ సిన్హా, జూనియర్ శాస్త్రవేత్త దిలేశ్వర్ కుమార్‌లు బూటకపు పరిశోధనలు చేశారని ముంబైకి చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ అగ్రికల్చర్(సెంటెగ్రో) అనే స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది. డా.ఎస్ఎన్ సిన్హా నేతృత్వంలో ఓయూలో పీహెచ్‌డీ చేస్తున్న దిలేశ్వర్ కుమార్‌కు క్రిమిసంహారక మందుల ప్రభావానికి గురైన మొక్కలపై పరిశోధన చేయడానికి ఐసీఎంఆర్ రూ. 41లక్షల గ్రాంట్‌ను కేటాయించింది. ఈ నిధులను స్వప్రయోజనాలకు వినియోగించుకుని, తప్పుడు వివరాలతో 6 పరిశోధన పత్రాలను అందజేసినట్లుగా సెంటెగ్రో ఆరోపించింది. కాగా స్వచ్ఛంద సంస్థ చేసిన ఆరోపణలపై ఎన్ఐఎన్‌లో చర్చ సాగుతుండగా, దీనిపై ఐసీఎంఆర్ కమిటీని నియమించినట్లుగా తెలిసింది.

విద్యుత్ బిల్లు కట్టకపోతే కనెక్షన్ కట్..

రిటైర్డ్ ఉద్యోగి నుంచి రూ. 3.44 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

సిటీబ్యూరో, మే 6(నమస్తే తెలంగాణ): గత నెల విద్యుత్ బిల్లు చెల్లించలేదంటూ ఓ రిటైర్డ్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు లింక్ పంపించి అతని ఖాతాలో నుంచి రూ. 3.44 లక్షలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. జవహర్‌నగర్‌కు చెందిన రిటైర్డు ఉద్యోగికి గత నెల 2న విద్యుత్ బిల్లు పెండింగ్‌లో ఉందంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. తాను బిల్లు చెల్లించానంటూ చెప్పి ఫోన్ పెట్టేశాడు. అయితే మీ బిల్లు పెండింగ్‌లో ఉండడంతో ఈ రోజు రాత్రి 7.30 గంటలకు కరెంట్ కనెక్షన్ కట్ అవుతుంది.. మీరు ఫలాన ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చంటూ వాట్సాప్‌కు మెసేజ్ పంపించారు. ఆ తరువాత ఒక లింక్ పంపించి.. బిల్లు చెల్లించాలని సూచించారు. తరువాత సైబర్‌నేరగాళ్లు వీడియో కాల్‌లో మాట్లాడుతూ.. బాధితుడితో లింక్ క్లిక్ చేయించి, బ్యాంకు ఖాతా వివరాలు తీసుకున్నారు. ఒక పక్క వీడియో కాల్‌లో మాట్లాడుతూ మరో పక్క బాధితుడి ఖాతా ఖాళీ చేయడం ప్రారంభించారు. ఇలా నిమిషాల వ్యవధిలోనే ఓటీపీలు తెలుసుకుంటూ అతని బ్యాంకులో ఉన్న 3.44 లక్షలు సైబర్‌నేరగాళ్లు కాజేశారు. దీంతో బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయగాకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పాస్‌పోర్టు విచారణకు వెళ్తే కానిస్టేబుల్‌పై దాడి.. నలుగురి అరెస్టు

మలక్‌పేట, మే 6: పాస్‌పోర్టు విచారణకు వెళ్లిన పోలీస్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన కేసులో నలుగురిని మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. మూసారాంబాగ్‌కు చెందిన సర్వేశం హైదరాబాద్ నగర పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సౌత్‌ఈస్ట్ జోన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం సాయంత్రం 5.30 గంటలకు పాస్‌పోర్టు విచారణ నిమిత్తం గీతాంజలి అడ్మైర్ అపార్ట్‌మెంట్‌లోని ఫస్ట్‌ఫ్లోర్‌లో గోగు అర్షిత ఇంటికి వెళ్లగా ఆమె తల్లి సునీత, సోదరుడు ఉన్నారు. డాక్యుమెంట్లను పరిశీలించిన కానిస్టేబుల్ సర్వేశ్వర్.. అపార్ట్‌మెంట్‌లో నివసించే వ్యక్తిని సాక్షిగా పిలవమని చెప్పాడు. అనిత అనే మహిళ అక్కడికి రాగా ఆమెను అడగగా అభ్యంతరకరంగా ప్రవర్తించి కానిస్టేబుల్‌తో గొడవకు దిగారు. అనంతరం ఆమె.. తన భర్త శ్రవణ్ కుమార్, సోదరులు నరేశ్, శివ, శేఖర్‌లను పిలిపించారు. దాంతో అక్కడికి వచ్చిన ఆ నలుగురు కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు పట్నంశెట్టి అనిత, పట్నంశెట్టి శ్రవణ్‌కుమార్, అగనూరి నరేశ్, శివశేఖర్‌లను అరెస్ట్ చేసి 14 రోజుల రిమాండ్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552.
NT-336465

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745.
NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-336360

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Appro